JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 313 02 గురువారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

జనసైన్యం సిటి

కరీంనగర్ లోని ఆర్టీసీ బస్సులకు ఏమైంది బుధవారం నాడు ఉదయం ఆర్టీసీ బస్టాండ్ లోనే ఎలక్ట్రికల్ బస్సు కాలిపోగా అదే రోజున

# కరీంనగర్ లో ఆర్టీసీ బస్సులకు ఏమైంది.





తిమ్మాపూర్ మండల కేంద్రంలో లారీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మరో ఆర్టీసీ బస్సు ధ్వంసమైనది. ఒకేరోజు కరీంనగర్ లోనే రెండు ఆర్టీసీ బస్సులు వివిధ రకాల కారణాలతో ధ్వంసం కావడంతో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినారు. ఇలా ఆర్టీసీ బస్సులు కాలిపోతూ ప్రమాదాల గురికావడంతో కరీంనగర్ లోని ప్రయాణికులు ఆర్టీసీ బస్సు ఎక్కాలంటేనే భయాందోళనకు గురి అవుతున్నారు. ఆర్టీసీ అధికారులు మాత్రం ఎలక్ట్రికల్ వాహనాలను బుధవారం నిలిపివేశారు . అయినప్పటికీ ఆర్టీసీలో ప్రయాణం అంటేనే ప్రయాణికులు భయంతోనే గురవుతున్నారు.

# చినుకు పడితే చాలు... స్మార్ట్ సిటీ అందాలు



కరీంనగర్ స్మార్ట్ సిటీగా పేరొచ్చినా కానీ కరీంనగర్లోని వివిధ కాలనీలో చిన్నపాటి వానకే ఇలా రోడ్లు బురదమయమై నడవడానికి వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఉన్నాయి.కరీంనగర్ లో రాత్రి కురిసిన చిన్న పాటి వర్షానికి కట్ట రాంపూర్ నుండి  గిద్దె పెరుమాండ్ల స్వామి దేవాలయం మీదగా కోతి రాంపూర్ వెళ్లే దారి బురదమయం అయింది. ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న పట్టించుకోని పాలకులు.

## ఓటర్లు జాగ్రత్త

### మంత్రి పొన్నం ప్రభాకర్



రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు సవరణ జరుగుతుంది. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే కాంగ్రెస్ పార్టీ అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు పోకుండా కాపాడుకుంటుంది ఎన్నికల కమిషన్ బిఎల్ ఓ లతో సమాంతరంగా కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఈ లను నియమించింది .బిఎల్ఎ లు ఇంటింటికి తిరుగుతూ ఓట్లు కోల్పోకుండా సమన్వయం చేస్తున్నారు ఇటీవల ఎస్ఐఆర్ జరిగిన రాష్ట్రాల్లో బీహార్ పశ్చిమబెంగాల్ లో లక్షలాది ఓట్లు తొలగించారు .అక్కడ ఫలితాలు తారుమారయ్యాయి .కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారు... ఇక్కడ కూడా అలాంటి అవకాశం జరిగే పరిస్థితి ఉంది ప్రజాస్వామిక వాదులు రాజకీయ వాదుల ఓట్లు కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలి .గతంలో 2002 లో ఓటరు సవరణ జరిగినప్పుడు అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు కోల్పోకుండా ఎన్నికల కమిషన్ ప్రభుత్వాలు భావించాయి .ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్నికల కమిషన్ పై అనేక ఆరోపణలు వస్తున్నాయి.. ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు .ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి..ఎన్నికల కమిషన్ తరపున వస్తున్న బిఎల్వోలు వస్తె రెండు ఫోటోలు సిద్ధం చేసుకుని మీ వివరాలు వారికి ఇవ్వాలి..ఇప్పటికే ఇంటింటా ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ఇవ్వడం జరుగుతుంది .ఓటు కోల్పోకుండా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయాలి..కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ 12 సంవత్సరాల కాలంలో తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలి .మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు వచ్చినప్పుడు తన యొక్క గౌరవాన్ని కాపాడుకోవాలి .రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది తెలంగాణ విభజన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు. తెలంగాణ ఏర్పాటును అనేకసార్లు అవహేళన చేసిన పార్టీ.. తెలంగాణలో భూస్థాపితం అవుతున్నారు తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎన్ని కార్పొరేటర్లు గెలిచారో, సర్పంచులు ఎంతమంది గెలిచారు లెక్కలేసుకోండి .8 మంది ఎంపీలు బిఆర్ఎస్ తో కుమ్మక్కు అవడం వాళ్లు గెలిచారు.బిఆర్ఎస్ మీ కోసం త్యాగం చేసి రాజకీయ ఆటలో సరెండర్ అయి.. మిమ్మల్ని గెలిపించారు..ఇక్కడ మేము పొడుస్తాం అంటే.. గ్రౌండ్లో మీకు లేదు.. నీ హోదా వద్దకు తగ్గట్టు మాట్లాడండి.



మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



హరీష్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు

## జగన్నాథ రథయాత్ర పరిచయ పత్రం విడుదల చేసిన ఇస్కాన్ నరహరి ప్రభుజీ




పూరీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలతో కూడిన రథయాత్ర ప్రతి ఏటా ఆషాడ శుక్ల విదియ తిథి రోజు పూరీ పురవీధుల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా అనేక నగరాలు, గ్రామాల్లో అత్యంత వైభవంగా జరుగుతుంది. జూలై 16, 2026 రోజు పూరీలో ప్రారంభమయ్యే రథయాత్ర తొమ్మిది రోజుల పాటు జరిగి 24 జూలై 2026 రోజున ముగుస్తుంది. పూరీ నగర పురవీధుల్లో ప్రారంభమైయ్యే 16 జూలై 2026 పుణ్య గడియల్లోనే కరీంనగర్ పట్టణంలో కూడా పెద్ద ఎత్తున జరపడానికి భారీ ఏర్పాట్లు చేయడం విశేషమని ఇస్కాన్ నరహరి ప్రభు జీతో పాటు కరీంనగర్ జగన్నాథ రథయాత్ర కమిటీ అధ్యక్షులు కన్నా కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ దారం రఘురాం చొరవ తీసుకొని ముద్రించిన జగన్నాథ రథయాత్ర పరిచయ పత్రాలను నరహరి ప్రభుజీ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. ఈ రంగురంగుల పత్రంలో సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథుడి రథయాత్రకు సంబంధించిన పూర్వ చరిత్రను సరళ తెలుగు భాషలో వర్ణించడం సంతోషదాయకం అని ప్రభుజీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దారం రఘురాం మాట్లాడుతూ కరీంనగర్ పురవీధుల్లో జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా జరగడం భక్తులకు ఆనందాన్ని కలిగిస్తుందని నిర్వాహకులను ప్రశంసించారు. ఈ జగన్నాథ రథయాత్ర పరిచయ పత్రం విడుదల చేసిన కార్యక్రమంలో కన్నా కృష్ణ, డా: ఎల్ రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డిలు పాల్గొని డాక్టర్ రఘురాంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.
జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు గోగూరి మహిపాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు రాజేష్, సర్పంచులు గడ్డం జీవన్ రెడ్డి, కడారి మల్లేశం, మహేశ్, శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, గంగారావు, తిరుపతి, హుస్సేన్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ కుమార్, పూడూరు మాజీ సర్పంచ్ చింతపండు ఐలయ్య, అజయ్ రెడ్డి, నజీర్, పాపి రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, రాఘవ రెడ్డి, చింటూ, సల్మాన్‌తో పాటు రైతు నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైద్యులు, సీఏలు, పోస్టల్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి



**జనసైన్యం సిటి**
కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో 'లయన్స్ క్లబ్ ఆఫ్ భగత్‌నగర్' ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) డే మరియు పోస్టల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై ఆయా రంగాల నిపుణులను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. భూమిపై కంటికి కనిపించే దేవుళ్లు డాక్టర్లు అని, ప్రాణదాతలుగా వారు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు. కమ్యూనికేషన్ రంగంలో టెక్నాలజీ ఎంతగా పెరిగినా, సామాజిక మాధ్యమాలు విస్తరించినా.. పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందించే సేవలకు ప్రజల్లో ఇప్పటికీ ఒక ప్రత్యేకమైన గుర్తింపు, నమ్మకం ఉన్నాయన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి, పన్నుల విధానాన్ని సక్రమంగా అమలు చేయడంలో చార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. నూతన నిబంధనలు, టెక్నాలజీకి అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం శ్రమించే ఈ మూడు రంగాల వారిని గుర్తించి సన్మానించడం.. వారిపై ఉన్న గౌరవంతో పాటు భవిష్యత్తులో వారు మరింత బాధ్యతగా పనిచేసేలా ప్రోత్సహిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా భగత్ నగర్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తోట భూమేశ్వర్, కార్యదర్శి వాసర్ల రామచంద్రం, కోశాధికారి వెంకటేశ్వర రావులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం సామాజిక సేవే లక్ష్యంగా బాధ్యతలు తీసుకున్న వీరు.. తమకున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్లబ్‌ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్‌లోని లయన్స్ క్లబ్‌లలో భగత్‌నగర్ క్లబ్‌ను అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్, సురేష్ నారాయణ్, గాంధీ, సేనారెడ్డి, అంజయ్య, బచ్చు కుమార్, సామ్రాట్ తదితర ప్రముఖులతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు, భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఔదార్యం



**జనసైన్యం సిటి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంకలో 2009 నుండి2023 వరకు 14 సంవత్సరాల పాటు పనిచేసి బదిలీపై జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ జమ్మికుంటకు బదిలీపై వెళ్లిన మ్యాకమల్ల శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ తను పనిచేసిన పూర్వ పాఠశాలకు 12000 రూపాయల విలువైన పోర్టబుల్ సౌండ్ సిస్టం ను అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.సౌండ్ సిస్టం ను జిల్లా విద్యాధికారి ఎన్ ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డికి అందించారు. గణిత ఉపాధ్యాయునిగా బోధనతోపాటు ఎన్సీసీ ఆఫీసర్ గా,ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉన్న సమయంలో అట్టి బాధ్యతలను కూడా నిర్వర్తించినట్లు హెచ్ఎం తెలుపగా జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సేవలను అభినందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన విద్యార్థుల కోసం విరాళాలు సేకరించి వారి పేరున ఫిక్స్ డిపాజిట్ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు.ఎన్సిసి ఆఫీసర్ గా విద్యార్థుల్లో క్రమశిక్షణ,దేశభక్తిని పెంపొందించడంతోపాటు సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసి విద్యార్థుల్లో సామాజిక స్పృహ,చైతన్యాన్ని, సేవా భావాన్ని పెంపొందించేందుకై అహర్నిశలు కృషి చేశారని ప్రశంసించారు.ఇట్టి కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి.




**జనసైన్యం సిటి**

ప్రైవేట్ విద్యాసంస్థలు వారిష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఈరోజు చొప్పదండి మండల కమిటీ ఆధ్వర్యంలో ఫీజులు నియంత్ర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మామిడిపల్లి మణికంఠ మాట్లాడుతూ చొప్పదండి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది కేవలం ఒక ఎల్కేజీ విద్యార్థికి ఏడువేల రూపాయల పుస్తకాల ఫీజు తీసుకుంటున్నారు మరియు వారు చెప్పిన బుక్ స్టాల్ లోనే అమ్మాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అంటే పుస్తకాలను వ్యాపారం చేస్తూ ఆర్థిక లాభాలు ధ్యేయంగా ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది బుక్ స్టాల్ తో కుమ్మక్కై కమిషన్లకు ఒక కక్కుతి పడి ఈ విధంగా వ్యవహరిస్తున్న పరిస్థితి మండల కేంద్రంలో కనిపిస్తుంది కావున బుక్స్ యూనిఫామ్ పేరిట వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది తీసిన నియంత్రణ చట్టం లేకపోవడం వలన విచ్చలవిడిగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల పైన ఫీజుల భారము మోపుతున్న పరిస్థితి ప్రైవేటు యజమాన్యంలో కనిపిస్తుంది కావున జిల్లా వ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది మండల కేంద్రంలో ప్రైవేటు యజమాన్యాలు ఇదేవిధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రైవేట్ విద్యాసంస్థల ముందు ధర్నాల చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ నిఖిల్, నాయకులు అరుణ్ జాన్సన్ శ్రీశాంత్ సిద్ధార్థ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రైతుకు భరోసా




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతులకు భరోసా దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కోసం రైతు భరోసా కింద ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడంతో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పేర్కొన్నారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు పండిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మరో 10 ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలోనే చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి దూసుకుపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సర్పంచ్లు వేముల భాస్కర్, రాచమల్ల రవి,లింగాల లింగయ్య,రేండ్ల శ్రీనివాస్ ,బీర్ల ఆనందం, చిందం ఆంజనేయులు, బారాజు ప్రభాకర్ రెడ్డి, పురమల్ల మనోహర్ ,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గునుకొండ బాబు, వేముల అంజి, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, కర్ర బాపురెడ్డి, బైరిశెట్టి సంపత్,అట్ల శేఖర్ రెడ్డి, ఆరె రాజశేఖర్, గుడి ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, గుండావేణి తిరుపతి, కొలిపాక మల్లేశం, పెంచాల చందు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




గంగాధర మండలం మధురానగర్ లో రూ.30 లక్షల రూపాయలతో ఆధునికరించిన బస్టాండ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ లో రూ.30 లక్షలతో ఆధునీకరించిన ఆర్టీసీ బస్టాండ్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ఆర్టీసీని పట్టించుకున్న వారు లేరని గుర్తు చేశారు. గంగాధర బస్టాండ్ అధ్వానంగా ఉండేదని, కనీసం బస్సులు కూడా బస్టాండులోకి వెళ్లలేదని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బస్టాండ్ ఆధునికరణ కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు. బస్టాండ్ చుట్టూ సీసీ రోడ్డు, ఆధునిక మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చోవడానికి అనవుగా కుర్చీలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సులు బస్టాండులోకి వచ్చేలా చర్యలు చేపట్టారు మరియు ఈ విద్యాసంవత్సరం నుండి గంగాధర మండల పరిధిలో చదువుతున్న అనేక మంది విద్యార్థుల సౌకర్యార్థం బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో బస్టాండు అభివృద్ధి కి మరింత కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ RM శ్రీ భూపతిరెడ్డి, డిపో మేనేజర్ విజయ మాధురి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సర్పంచ్లు వేముల భాస్కర్, రాచమల్ల రవి,లింగాల లింగయ్య,రేండ్ల శ్రీనివాస్ ,బీర్ల ఆనందం, చిందం ఆంజనేయులు, బారాజు ప్రభాకర్ రెడ్డి, పురమల్ల మనోహర్ ,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, పడాల రాజన్న,కంకణాల రాజగోపాల్ రెడ్డి, గునుకొండ బాబు, వేముల అంజి, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, కర్ర బాపురెడ్డి, బైరిశెట్టి సంపత్,అట్ల శేఖర్ రెడ్డి, ఆరె రాజశేఖర్, గుడి ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, గుండావేణి తిరుపతి, కొలిపాక మల్లేశం, పెంచాల చందు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో బుధవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజానికి ఆరోగ్య భద్రతను అందిస్తూ మానవాళి సేవలో నిరంతరం నిమగ్నమై ఉండే వైద్యుల సేవలను కొనియాడుతూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ప్రసంగాలు ఆకట్టుకుని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరీంనగర్ పట్టణ ప్రముఖ మినిమల్ యాక్సెస్ ప్రోక్టాలజీ విభాగంలో జాతీయ స్థాయి వక్త, శిక్షకుడు, లాప్రోస్కోపిక్ , లేజర్ సర్జన్ డా. ప్రదీప్ కుమార్,మరియు ప్రముఖ ఇంటర్వేషనల్, రేడియోలజిస్ట్ డా. కాంచన్ ప్రట్టి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్య వృత్తిలో సేవాభావం, మానవత్వం, అంకితభావం ఎంత ముఖ్యమో వివరిస్తూ తమ అనుభవాలను పంచుకున్నారు. వారి సందేశాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించడమే కాదు, జీవితంపై ఆశను నింపే మహోన్నత వ్యక్తులు. వారి సేవలు సమాజానికి ఎనలేనివి. డాక్టర్స్ డే సందర్భంగా విద్యార్థులు వైద్యుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయడం అభినందనీయమైన విషయం" అని అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ మాట్లాడుతూ, "వైద్యులు తమ అంకితభావంతో ఎన్నో ప్రాణాలను కాపాడే దైవస్వరూపులు. వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు.అనంతరం ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.యు.ఎం. ప్రసాద్, సమన్వయకర్త జి.దీప్తి రాణి, ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.



## పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తాం



**జనసైన్యం సిటి**

హనుమకొండ : పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాలు భారీ పికెటింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికారులను, సిబ్బందిని కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఉదయం నుంచే పికెటింగ్ నిర్వహించడం ప్రధాన రోడ్డు పైనే వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు ప్రభుత్వం, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను పరిరక్షించేది రాష్ట్రంలో వామపక్షాలేనని అన్నారు. భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాంటి భూములలో ప్రభుత్వం పేదలకు నివాస స్థలాలుగా కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే వరకు, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు. పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, నిరుపేదలపై దాడులకు పాల్పడుతున్నదని, పేదలపై ఆపాలని వారు తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం పికెటింగ్ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా వామపక్ష పార్టీల కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో సహా వామపక్షాల నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఎన్ ఎ స్టాలిన్, కర్రె లక్ష్మణ్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్, ఎన్. రాజమౌళి, సిపిఎం జిల్లా నాయకులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, వీరన్న, టి. ఉప్పలయ్య, మంద సంపత్, గుమ్మడి రాములు, వెంకట్, వేయిలాది గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ యూనివర్సిటీకి వనజీవి పేరు పెట్టాలి



జనసైన్యం సిటి

పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి కోట్లాది మొక్కలు నాటిన వనజీవి శ్రీ ధర్పల్లి రామయ్య 89వ జయంతి వేడుకలు హైదరాబాద్ అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో ఘనంగా నిర్వహించారు .

తెలంగాణ కుమ్మర సంఘం రి.నెం. 880/2014 రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూలై 1న 2026న రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని అత్తాపూర్ హైదర్గూడా సమీపంలోని (జిహెచ్ఎంసి) లక్ష్మీ నగర్ పార్కులో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మనజీవి రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ పత్రిక రచయిత కాలమిస్ట్ తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్రఅధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ మన వనజీవి రామయ్య సమాజానికి అందించిన సేవలు అమూల్యమైన వని కొనియాడారు. తన 3 ఎకరాల భూమిని అమ్మి వచ్చిన డబ్బుతో విత్తనాలు కొని అడవులను పెంచినత్యాగశీలతను సమాజంస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఇవ్వాలి అని పిలుపునిచ్చారు ఈ వేడుకల్లో ప్రధాన వక్తగా హాజరైన తెలంగాణ కుమ్మర సంఘం 880/2014రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢ తెలంగాణ కుమ్మర ఆత్మగౌరభవన్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు కొల్లూరు అనిల్ కుమార్ మాట్లాడుతూ అడవుల విస్తరణకు పద్మశ్రీ వనజీవి రామయ్య చేసిన విశేష సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఉద్యానవనం అటవీ యూనివర్సిటీకి వనజీవి రామయ్య పేరు పెట్టాలని ఆయన కోరారు .అలాగే పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహద పడే కుమ్మర వృత్తిని పునర్జీవింప చేయాలని అలా చేయడమే మట్టిని నమ్ముకున్న వనజీవి రామయ్య ఆశయాలకు నిజమైన గౌరవమని ఆఆశయాలు నెరవేర్చడమే మన బాధ్యత అని అన్నారు .రాష్ట్ర కార్యదర్శి కాకులారం శంకర్ మాట్లాడుతూ నిరంతరం ప్రకృతిని రక్షించడం ద్వారానే పద్మశ్రీ రామయ్య గారి ఆశయాలు నెరవేరుతాయని స్పష్టం చేశారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా లక్ష్మీ నగర్ పార్క్ లోని పవిత్రమైన రావి చెట్టుకు ప్రత్యేక సంరక్షణ చర్యలు చేపట్టారు . ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెంకటరెడ్డి పంచాక్షరరావు నరసింహారావు అత్తాపూర్ యోగ సెంటర్ గురువు పి మహేందర్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ ప్రభాకర్ బాలకృష్ణ తదితరులతో పాటు తెలంగాణ కుమ్మర సంఘం ప్రతినిధులు పర్యావరణ ప్రేమికులు ఎకనామిక్స్ ఫోరం సభ్యులు అత్తాపూర్ యోగ సబ్యులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అత్తాపూర్ /రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ పార్కులో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ పద్మశ్రీ వనజీవి ధరిపెల్లి రామయ్య 89వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ పత్రిక రచయిత కాలమిస్ట్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కనకయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరు అనిల్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి కాకులారం శంకర్ ప్రభాకర్ నరసింహారావు తదితరులు.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు








మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



జ్యోతికి జన్మదిన శుభాకాంక్షలు



రమణ చార్య స్వామికి జన్మదిన శుభాకాంక్షలు



రాము రేణుక దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# కరీంనగర్లో ఎలక్ట్రిక్ బస్సులు నిలిపివేత..!




**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లాలో ఆర్టీసీ జీదీవీ ఎలక్ట్రికల్ బస్సులు వరుస ప్రమాదాలకు గురవుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ బస్సుల సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సమాచారం. సాంకేతిక లోపాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నివేదిక వచ్చాకే తిరిగి వీటిని రోడ్డెక్కించనున్నట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

**జనసైన్యం సిటి**



ఇండ్ల స్థలాలు లేక ఇండ్లు నించుకోలేని వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మరియు ఆర్థికంగా వెనకబడిన ఓసి కులాలకు చెందిన అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బుధవారం సిపిఐ నాయకులు చిగురుమామిడి మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

అర్హులైన వారికి న్యాయం జరిగే విధంగా చూడడం కోసం పై అధికారులకు తెలియజేస్తామని డిప్యూటీ తహశీల్దార్ తెలిపినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక,స్వంత స్థలం కూడా లేకపోవడం మూలంగా వారి వారి ఉమ్మడి కుటుంబాల్లోని (ఇండ్లల్లో) చిన్న,చిన్న గదులల్లో నివసిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయని,గ్రామాల్లోని ప్రభుత్వ భూములను అధికారులు గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై,అధికార యంత్రాంగంపై ఉందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో పథకం ప్రారంభించిందనీ,ఇండ్లు లేని నింరుపేదలందరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తూ మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని,అందులో కొంత మందికి మాత్రమే ఇండ్లు మంజూరు అయినవనీ,ఇంకా అనేక మంది అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడం మూలంగా నిరాశ చెందుతున్నారనీ,ఎల్ వన్,ఎల్ టూ,ఎల్ త్రీ కేటగిరీల పేరుతో అర్హులకు అన్యాయం జరుగుతుందని,మరొక్కసారి అధికారులను క్షేత్ర స్థాయి పరిశీలనకు ప్రభుత్వం పంపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో ఇండ్లు నిర్మించుకొని అందులో జీవనం కొనసాగించాలనే ఆకాంక్షతో అనేకమంది అర్హులైన నిరుపేదలు ఉన్నారని.తక్షణమే ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబానికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇండ్ల స్థలాలు మరియు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని లేని పక్షంలో అర్హులందరినీ సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,బోయిని వల్లభాయ్ పటేల్,మావురపు రాజు,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్,మండల కౌన్సిల్ సభ్యులు గోలీ బాపు రెడ్డి,ఎం.డి.ఉస్మాన్ పాషా,ఎలగందుల రాజు,మొగిలి ఓదెలు,తమ్మిశెట్టి రవీందర్, రాకం అంజవ్వ,అందె తిరుపతి,మహంకాళి రాములు,తాళ్ళపెల్లి చంద్రయ్య,అనువోజు జనార్ధన్,కయ్యం వీరయ్య,చెంచల రవి,బద్దం కొమురెల్లా రెడ్డి,నాయిని సురేష్,పీచు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గోను ప్రైవేటు పరం చేస్తే ఉద్యమమే.

**జనసైన్యం సిటి**



లాభాల బాటలో నడిచే ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూడడం సిగ్గుచేటైన చర్య అని వెంటనే ఆర్టీసీ కార్గో ప్రైవేట్ పరం చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలొ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత ప్రభుత్వం ఆర్టీసీ నష్టపోతుందనే ఉద్దేశముతో ఆర్టీసీలో కార్గోను ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఎన్నో లాభాలు ఆర్టీసీ గడిచిందని కానీ నేడు అదే కార్గో అప్పుల ఊబిలోకి పోయిందనే సాకుతో ఇప్పుడున్న ప్రభుత్వం ప్రవేట్ పరం చేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గుచేట ఆయన చర్యని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కార్గో ద్వారా ఏటా వంద నుంచి 120 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆదాయం వస్తుందని దీనిని గతంలో జరిగినటువంటి టెండర్లలో 35 కోట్లకు ఒక ప్రైవేటు సంస్థకు టెండర్ అప్పగించడం చూస్తుంటే ఇందులో అవినీతి జరిగిందని అర్థమవుతుందన్నారు. ఆర్టిసి సంస్థను కాపాడాల్సినటువంటి పెద్దలే సంస్థను పూర్తిగా నష్టాల్లో చూపించి మూసివేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గు మాలిన చర్యని ఆయన విమర్శించారు. కొత్తగా ఏర్పాటు అయిన అగ్రిమెంట్ ఈ ఆగస్టు ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉందని దీంతో కార్గో పై ఆధారపడ్డ దాదాపు 500 మందికి పైగా హమాలీల బతుకులు రోడ్డున పడే ప్రమాదం కూడా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్గో ప్రైవేట్ ఈ కర్ణను నిలిపివేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రన్నింగ్ కాలమ్



సిషెల్స్ కు మనదేశం
అంబులెన్స్ దానాలు
మనదగ్గర పోయినా
మంచంలనే పానాలు

అవ్వకు అన్నంలేదు
చిన్నికి పెడ్డడ చీర
వింత పోకడలేంది
విశ్వగురువు వీర

-పెనుగొండ
బసవేశ్వర్..

## అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిమ్మాపూర్ CPI మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దారు గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొనగంటి కేదారి బోయిని తిరుపతి లు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో నిజమైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదు పూర్తిగా గుడిసెలు రేకులలో ఉండే అటువంటి వారు కూడా ఇంకా ఉన్నారు వారిని గుర్తించి తక్షణమే వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అలాగే అర్హులైనటువంటి నిరుపేదలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలలో మరియు వెనుకబడిన ఓసి కులాలలో కూడా చాలామంది ఉన్నారు వీరికి ఇప్పటికీ ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం శోషనీయం కావున గ్రామాలలో ఒకే నాయకుని మాటమీద నిర్ణయాలు జరుగుతున్నాయి అలా కాకుండా ఇందిరమ్మ కమిటీలు వాడ వాడల తిరిగి నిజమైన లబ్ధిదారులను గుర్తించి నివేదిక తయారుచేసి పైకి పంపగలరు దీనిమీద ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే గారు ప్రత్యేక దృష్టి సారించి నిజమైన నిరుపేదలకు న్యాయం చేయగలరు అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొన్నగంటి కేదారి తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి మండల కోశాధికారి వంగల భాస్కర్ రెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి గంగిపల్లి శంకర్ రైతు సంఘం నాయకులు ఆవునూరి రమేష్ సిపిఐ నాయకులు కొంటూ శ్రీను సముద్రాల రాజయ్య లు పాల్గొనడం జరిగింది.

## జనగాం గ్రామంలో రెండు మహిళా సంఘ భవనాలకు ఘనంగా శంకుస్థాపన



**జనసైన్యం సిటి**

అక్కన్నపేట మండలంలోని జనగాం గ్రామంలో గౌరవనీయులు రాష్ట్ర బీసీ సంక్షేమ ఒ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ సహకారంతో మంజూరైన రెండు వీవో మహిళా స్వశక్తి సంఘ భవనాల నిర్మాణానికి ఈరోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ డివిజన్ ఆత్మ చైర్మన్ జంగపల్లి ఐలయ్యముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ప్రత్యేక చొరవతో మహిళా సంఘాలకు రెండు భవనాలు మంజూరు కావడం గ్రామానికి ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడైన ఓటరు ఓటరు జాబితాలో తన పేరు ఉండేలా చూసుకోవాలని కోరారు. అలాగే సంఘ భవనాల నిర్మాణం కోసం స్థలం అందించిన కంకణాల అనిమిరెడ్డి గారి కుటుంబ సభ్యులకు మరియు ఎండీ షాబుద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారం గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈశ్వర్ ఉపసర్పంచ్,మరియు హుస్నాబాద్ సొసైటీ వైస్ చైర్మన్ ఎగ్గడీ ఐలయ్య.డీలర్ వెంకన్న, శాప శ్రీనివాస్, ఏపీఎం, మహిళా సంఘాల వీవోలు, గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# కుటుంబ వ్యవస్థలో వేగంగా మార్పులు - కొత్త సవాళ్లు



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

భారతీయ సమాజానికి కుటుంబ వ్యవస్థ వేల సంవత్సరాలుగా ప్రధాన బలంగా నిలిచింది. వ్యక్తి జననం నుంచి జీవితాంతం వరకు కుటుంబమే అతనికి తొలి పాఠశాల, తొలి రక్షణ వ్యవస్థ, తొలి సామాజిక సంస్థ. సంప్రదాయాలు, సంస్కృతి, విలువలు, ఆర్థిక భద్రత, సామాజిక బాధ్యతలు అన్నీ కుటుంబ వ్యవస్థ ద్వారానే తరతరాలకు చేరాయి. అయితే గత ఏడు దశాబ్దాల్లో భారతదేశంలో చోటుచేసుకున్న పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, విద్యా విస్తరణ, మహిళల ఉపాధి, సమాచార సాంకేతిక విప్లవం, జనాభా మార్పులు కుటుంబ వ్యవస్థ స్వరూపాన్నే గణనీయంగా మార్చేశాయి. ఈ మార్పును కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నంగా కాకుండా, మారుతున్న సామాజిక-ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా జరిగిన పరిణామంగా చూడాలి.

స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత సమాజం. ఉమ్మడి కుటుంబాలు, భూమి ఆధారిత జీవన విధానం, అధిక సంతానం, కుటుంబ సభ్యులందరూ కలిసి పని చేయడం సాధారణంగా ఉండేది. కుటుంబం ఉత్పత్తి కేంద్రంగా పనిచేసేది. వ్యవసాయం, కుటుంబ వృత్తులు, చేతివృత్తులు అన్నీ కుటుంబ సభ్యుల సమిష్టి కృషిపైనే ఆధారపడి ఉండేవి. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. ఉద్యోగాల కోసం గ్రామాల నుంచి పట్టణాలకు, దేశం నుంచి విదేశాలకు వలసలు పెరిగాయి. కుటుంబ సభ్యులు వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తూ సంపాదిస్తున్నారు. కుటుంబం ఇప్పుడు ఉత్పత్తి కేంద్రం కాకుండా వినియోగ కేంద్రంగా మారింది. ఈ మార్పు వల్ల చిన్న కుటుంబాల సంఖ్య వేగంగా పెరిగింది. ఉమ్మడి కుటుంబాలు పూర్తిగా అంతరించిపోలేదు కానీ వాటి ప్రాధాన్యం గణనీయంగా తగ్గింది.

భారతదేశ జనాభా గణాంకాలు కూడా ఈ మార్పును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 1951లో ఒక మహిళ సగటున దాదాపు ఆరు మంది పిల్లలకు జన్మనిస్తే, ప్రస్తుతం ఆ సంఖ్య ఇద్దరు పిల్లలకు చేరువైంది. జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి రేటు భర్తీ స్థాయి (రీ ప్లేస్ మెంట్ లెవెల్ ) కంటే దిగువకు చేరుకోవడం భారత జనాభా చరిత్రలో అత్యంత కీలకమైన మార్పు. దీనివల్ల భవిష్యత్తులో జనాభా పెరుగుదల మందగిస్తుంది. చిన్న కుటుంబాలు మరింత పెరుగుతాయి. అదే సమయంలో వృద్ధుల జనాభా కూడా వేగంగా పెరుగుతుంది.

గృహాల పరిమాణం తగ్గడం మరో ప్రధాన పరిణామం. ఒకప్పుడు ఒకే ఇంట్లో మూడు లేదా నాలుగు తరాలు కలిసి జీవించేవి. ఇప్పుడు తల్లిదండ్రులు, ఒకటి లేదా ఇద్దరు పిల్లలతో కూడిన చిన్న కుటుంబాలు సాధారణమయ్యాయి. కుటుంబ సభ్యుల సంఖ్య తగ్గినా మొత్తం గృహాల సంఖ్య మాత్రం పెరుగుతోంది. దీనికి కారణం పెద్ద కుటుంబాలు అనేక చిన్న కుటుంబాలుగా విడిపోవడమే.

మహిళల జీవితాల్లో గత కొన్ని దశాబ్దాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. విద్య, ఉపాధి, ఆస్తి హక్కులు, ఆర్థిక స్వావలంబన పెరిగాయి. అయితే మరోవైపు ఉద్యోగ బాధ్యతలతో పాటు ఇంటి పనులన్నీ నిర్వహించాల్సిన "ద్వంద్వ భారం" ఇప్పటికీ మహిళలపైనే ఎక్కువగా ఉంది. చట్టపరంగా సమాన హక్కులు ఉన్నప్పటికీ, కుటుంబ నిర్ణయాలు, ఆస్తి పంపకం, వరకట్నం వంటి అంశాల్లో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయి.




వివాహ వ్యవస్థలో కూడా గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. బాల్య వివాహాలు గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గాయి. చదువు, ఉద్యోగాలు, కెరీర్ అవకాశాల వల్ల వివాహ వయస్సు పెరుగుతోంది. అయినప్పటికీ వివాహం ఇప్పటికీ భారతీయ సమాజంలో అత్యంత బలమైన సామాజిక సంస్థగానే కొనసాగుతోంది. పాశ్చాత్య దేశాల్లో కనిపించే సహజీవనం లేదా వివాహేతర కుటుంబ వ్యవస్థలు భారతదేశంలో ఇంకా పరిమితంగానే ఉన్నాయి.

అయితే వివాహ వ్యవస్థతో ముడిపడి ఉన్న ఆర్థిక భారం మాత్రం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా వరకట్నం, ఆడంబరమైన పెళ్లిళ్లు, బంగారం, ఖరీదైన విందులు, సామాజిక ప్రతిష్ఠ కోసం చేసే అధిక ఖర్చులు లక్షలాది కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఒక వివాహం కోసం సంవత్సరాల పొదుపు ఖర్చు చేయడం, అప్పులు చేయడం ఇప్పటికీ కొనసాగుతోంది. పెళ్లి అనేది ఆనంద వేడుక కంటే సామాజిక ప్రతిష్ఠ ప్రదర్శనగా మారుతున్న ధోరణి కూడా ఆందోళన కలిగిస్తోంది.

భారతీయ కుటుంబ వ్యవస్థ ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య లింగ అసమానత. వైద్య సాంకేతికత అభివృద్ధి, కుమారుడిపై సామాజిక మొగ్గు, వరకట్నం వంటి కారణాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఆడ శిశువుల సంఖ్య తగ్గింది. గత రెండు దశాబ్దాల్లో ఈ పరిస్థితి కొంత మెరుగుపడుతున్నప్పటికీ, లింగ సమానత్వం ఇంకా పూర్తిగా సాధించలేకపోయాం. మహిళలపై వివక్ష కేవలం పేదరికంతోనే సంబంధం కలిగి ఉండదని, సామాజిక భావజాలంతో కూడా ముడిపడి ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి.

భారతదేశానికి ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా ఉంది. 16 నుంచి 34 సంవత్సరాల మధ్య వయస్సు గల కోట్లాది యువత దేశ ఆర్థికాభివృద్ధికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. దీనినే "జనాభా డివిడెండ్" అంటారు. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలు తప్పనిసరి. లేకపోతే ఇదే యువ జనాభా భవిష్యత్తులో నిరుద్యోగం, సామాజిక అసంతృప్తి, ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉంది.

ఇక రాబోయే రెండు దశాబ్దాల్లో భారతీయ కుటుంబ వ్యవస్థ మరింత కొత్త సవాళ్లను ఎదుర్కోనుంది. వృద్ధుల సంఖ్య వేగంగా పెరగనుంది. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో వృద్ధుల సంరక్షణ సులభంగా జరిగేది. ఇప్పుడు చిన్న కుటుంబాల వల్ల ఆ బాధ్యత కొద్దిమంది సభ్యులపై పడుతోంది. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళలపై పిల్లల సంరక్షణతో పాటు వృద్ధుల సంరక్షణ భారం కూడా పెరిగే అవకాశం ఉంది. వివాహ వయస్సు మరింత పెరగడం, కొందరు వివాహం చేసుకోకుండా ఉండటం, ఒంటరిగా నివసించే వారి సంఖ్య పెరగడం వంటి ధోరణులు కూడా భవిష్యత్తులో మరింత స్పష్టంగా కనిపించవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, విదేశాలకు వలసలు పెరగడం వల్ల కుటుంబ సభ్యులు భౌగోళికంగా దూరమవుతున్నారు. దీనివల్ల కుటుంబ బంధాలు కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.

భారతీయ కుటుంబ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులను కేవలం సంప్రదాయాల పతనంగా చూడడం సరైంది కాదు. ఇవి సమాజంలో జరుగుతున్న ఆర్థిక, జనాభా, సాంకేతిక, విద్యా మార్పుల సహజ పరిణామాలు. అయితే ఈ మార్పులతో పాటు పెరుగుతున్న అసమానతలు, వరకట్నం, లింగ వివక్ష, మహిళలపై ద్వంద్వ భారం, వృద్ధుల సంరక్షణ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం కూడా ప్రమాదకరం.

ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి చట్టాలు మాత్రమే సరిపోవు. మహిళల ఆర్థిక సాధికారత, సమాన ఆస్తి హక్కుల అమలు, నాణ్యమైన ప్రభుత్వ విద్య, యువతకు ఉపాధి, సామాజిక భద్రతా వ్యవస్థలు, వృద్ధుల సంక్షేమం, వరకట్న వ్యతిరేక సామాజిక ఉద్యమాలు, కుటుంబ విలువలపై అవగాహన వంటి బహుముఖ చర్యలు అవసరం.

మొత్తంగా చూస్తే భారతీయ కుటుంబ వ్యవస్థ అంతరించిపోవడం లేదు; కొత్త పరిస్థితులకు అనుగుణంగా తనను తాను పునర్నిర్మించుకుంటోంది. కుటుంబ నిర్మాణం మారవచ్చు, జీవనశైలి మారవచ్చు, కానీ కుటుంబం అనే సామాజిక సంస్థ ప్రాధాన్యం తగ్గదు. అయితే సమానత్వం, పరస్పర గౌరవం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, బాధ్యతాయుతమైన కుటుంబ విలువలను బలోపేతం చేసినప్పుడే ఈ మార్పులు భారత సమాజ అభివృద్ధికి నిజమైన బలంగా మారతాయి.

# అంధకారంలో రెడ్ హిల్స్ కాలనీ




# వసంత్ వ్యాలీలో ఘనంగా డాక్టర్స్ డే






కరీంనగర్ హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో బుధవారం ఘనంగా జాతీయ డాక్టర్స్ డే ను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ ఆదర్శ హాస్పిటల్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆడెపు మానస, జనరల్ సర్జన్ మెతుకు మానస తేజస్విని, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పెద్ది సందీప్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ పాటిస్తూ చదువుపై శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని అప్పుడే ఉన్నత స్థాయి లక్ష్యాలను సాధిస్తారని విద్యార్థి దశలోనే తమ ఉన్నత లక్షల కొరకు చదివి తాము అనుకున్న వృత్తిలో రాణిస్తారని తెలిపారు, విద్యార్థి దశ అనేది ఒక గొప్ప వరమని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో పాల్గొన్నప్పుడు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఏ ,బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లోకెల్లా డాక్టర్ వృత్తి గొప్పదని కొనియాడారు ఈ సందర్భంగా ఆదర్శ హాస్పిటల్ డాక్టర్స్ ను ఘనంగా సన్మానించారు.

# వైద్యులు త్యాగధనులు.



**జనసైన్యం సిటి**

వనస్థలిపురం లక్ష్మి హాస్పిటల్లో డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి నాయకులు శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి, లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహ రెడ్డి, రానా ప్రతాప్, డాక్టర్స్ శ్రీకాంత్, శ్వేత, వంశీ, సృజన. ఈ సందర్భంగా పలువురికి అవార్డులు అందించారు. పలువురు డాక్టర్స్ ను సన్మానించారు. హాస్పిటల్ లో రీహాబిలిటేషన్ వార్డును ప్రారంభించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ..డాక్టర్లను భగవంతునితో పోలుస్తారు... వైద్య నారాయణో హరి అంటారు.వారి ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడతారు. ఎంత మంది వచ్చినా ఓపికతో సేవచేస్తారు. వైద్యులు త్యాగధనులు. కరోనా వచ్చినప్పుడు డాక్టర్లు సైతం మొదటిసారి భయపడ్డారు.. కరోనా సమయంలో మన దగ్గర మహేంద్ర హిల్స్లో మొదటి పేషెంట్ వచ్చినప్పుడు చుట్టుపక్కల ఇళ్ళ వారందరూ భయపడ్డారు. వెంటనే గాంధీకి షిఫ్ట్ చేశాము. వైద్యం అందించడం కోసం అందరూ భయపడ్డ సమయంలో.. డిపార్ట్మెంట్ కెప్టెన్ కాబట్టి స్వయంగా నేనే ఆసుపత్రికి వెళ్ళి చూశా. మేము ఉన్నాం అని భరోసా నింపాను. ధైర్యమే దీనికి మందు అని చెప్పాను. ఒక యుద్ధంలాగ చేసి పీపీఈ కిట్స్, శానిటైజర్లు, మందులు తెప్పించాము. మనిషి నేను ఎంత గొప్ప అని చెప్పుకున్నా ప్రకృతి ప్రకోపిస్తే ఎలా విలవిలలాడతారో కరోనా సమయంలో కళ్ళారా చూశాము. అలాంటి ప్రాణాలకు తెగించి సేవలందించిన డాక్టర్లు వైద్య సిబ్బంది శానిటేషన్ సిబ్బంది అందరికీ మరోసారి వందనాలు. డాక్టర్స్ డే సందర్భంగా మరోసారి అందరికీ శుభాకాంక్షలు.

# వి బి జి రాం జీ చట్టం ను రద్దు చేయాలి




జులై 1 నుండి విబిజి రాం జి చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీన్ని నిరసిస్తూ CITU,AIKAS ,AIAWU జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసింది . వి బీ జి రామ్ జి చట్టాన్ని తెచ్చింది. 125 రోజులు పని దినాలను ప్రచారం చేస్తున్నారు, కానీ నిధులు కేటాయింపు బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నది. గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40% కోత పెట్టి 60 శాతం మాత్రమే ఇస్తారట. 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్తున్నారు. వ్యవసాయ పనుల సీజన్ లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో ఉన్నది. కనీస వేతనాలు గురించి కొత్త చట్టంలో పేర్కొనలేదు. ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయాలి ఫోటోలు అప్లోడ్ అయితేనే వేతనాలు వస్తాయి లేకపోతే రావు. పని గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం దీనిలో లేదు. కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికి ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తారు . మెట్లు అసిస్టెంట్లు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదు వారి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది . కూలీల పని హక్కును హరించే కొత్త చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాశీ. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతుని వర్షం పడ్డట్టు అవుతుంది కనీస ఉల్కు పలుకు లేదు, పేద ప్రజలకు నష్టం కలిగించే ఈ చట్టాన్ని అమలు చేయమని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది . గతంలో ఉన్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్న సర్వహక్కులను ఈ వీబీజీ రాంచి చట్టం మొత్తం మింగేసింది ఇది కనుక దేశంలో అమలు అయితే కాయ కష్టం చేసుకునేటువంటి కార్మికులు తమ హక్కులు మొత్తం పోయే ప్రమాదం ఉంది అందుకోసమే ఈ వీబీజీ రాంచి చట్టాన్ని రద్దు చేసే అంతవరకు సమరశీలమైన సంఘటితమైన పోరాటాలని గ్రామస్థాయి నుండి ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కోశాధికారి జి రాజేశం సహాయ కార్యదర్శి పున్నం రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి మాతంగి శంకర్ మండల నాయకులు గౌరీమియా రజిత, వీరమ్మ ,జ్యోతి, సిఐటియు నాయకులు పుల్లేల మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుర్ర రత్నాకర్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు....

## రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు




కరీంనగర్ రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 'పర్యావరణ పరిరక్షణ , ప్రజల బాధ్యత' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంపక్స్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లతో పాటు చాక్లెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలను నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు బట్ట బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదేవిధంగా, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు చీరలను అందజేసి, వారి పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాడం శివకాంత్, సెక్రటరీ బట్టు వినోద్, ట్రెజరర్ మెతుకు కృష్ణ చైతన్య, లయన్ లంబు సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు వంగల రవి గోపాల్, అప్పాల శ్రీనివాస్, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దైవ సమానులైన వైద్యుల వృత్తి నిబద్ధత అనితరసాధ్యం






**జనసైన్యం సిటి**

ప్రజారోగ పరిరక్షణలో నిరంతరం క్రియాశీలకంగా, నిబద్ధతతో వైద్య సేవలను అందిస్తూ ప్రాణాలు కాపాడేందుకు కృషి చేస్తున్న వైద్యులు దైవ స్వరూపులని కరీంనగర్ జిల్లా అదనపు డిసిపి పి. వెంకట రమణ అన్నారు. ఈ రోజు జూలై 01 సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన జాతీయ డాక్టర్ల దినోత్సవం, ఉచిత నోటి, గొంతు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ తమ క్షేమం చూసుకోకుండా రోగుల ప్రాణాలను కాపాడేందుకు చొరవ చూపుతున్న వైద్యుల ఆరోగ్యాన్ని కూడా కాపాడేందుకు పౌర సమాజం ముందుకు రావాలన్నారు. రాత్రనకా పగలనకా వైద్యం అందించడంతో వైద్యులు తమ వ్యక్తిగత, కుటుంబ పనులకు సమయం కేటాయించలేక పోవడం దురదృష్టకరమన్నారు. గౌరవ అతిథి లయన్: డాక్టర్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు మన కళ్ల ముందు కనిపించే ప్రాణదాతలని, వారికి తగిన గుర్తింపును ఇవ్వాలని అన్నారు. కార్యక్రమ చైర్మన్ లయన్: డాక్టర్ సిహెచ్ రమణా చారి మాట్లాడుతూ రోగం వచ్చిన తర్వాత చికిత్స చేయడం కన్న రోగం రాకుండా తగు జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పొగ, గుట్కా, ఆల్కహాల్ లాంటి దురలవాట్లు కలిగిన వారికి నోటి, గొంతు క్యాన్సర్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రిపల్లి మహేందర్, కార్యదర్శి ఎన్ వేణుగోపాల్, కోశాధికారి ఎం ప్రవీణ్, లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ ఈ రమేష్, లయన్ వి జగదీశ్వరాచారి, లయన్ డాక్టర్ వి శ్రీనివాస్, లయన్ ఎం వేణు, లయన్ ఎం అరవింద్ బాబు, లయన్ సురేందర్, లయన్ రఘునందన్ రావు, లయన్ కిరణ్, ఆసుపత్రి సిబ్బందితో పాటు పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ స్పెషలిస్టు వైద్యులను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. డాక్టర్ల సన్మానం అనంతరం ఉచితంగా గొంతు, నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు.

జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ దినోత్సవం :

01 జూలై 2026 రోజున కరీంనగర్ పట్టణంలో జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఏ డి నిరంజనా చారి, సిఏ ఎం ప్రవీణ్ కుమార్ తదితరులను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ వేదికగా డి నిరంజనా చారి మాట్లాడుతూ వ్యక్తులు, సంస్థల ఆర్థిక కార్యకలాపాలను గాడిలో పట్టే విలువైన సిఏలకు తగు గౌరవ మర్యాదలు కల్పించాలని కోరారు.

వృద్ధాశ్రమానికి బట్టల వితరణ:

వెదురు గ్రామ సమీపాల నిర్వహించబడుతున్న స్పందన వృద్ధాశ్రమానికి లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి చొరవతో చీరలు, బెడ్ షీట్స్ ఉచితంగా పంపిణీ చేసి, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.

జాతీయ పోస్టల్ వర్కర్స్ దినోత్సవం:

నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా ఇద్దరు పోస్టు మెన్లను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోస్ట్‌మెన్ చేస్తున్న సేవలను కొనియాడారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాలకు భద్రత



**జనసైన్యం సిటి**

సిద్దిపేట్ జిల్లాలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తోంది. కోహెడ మండలం ఆరేపల్లి గ్రామంలో “సురక్ష నేత్ర” కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను సిద్దిపేట్ అడిషనల్ డీసీపీ (ఎఆర్) సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారు. ఆరేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట్ అడిషనల్ డీసీపీ (ఎఆర్) సుభాష్ చంద్రబోస్ గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్ మరియు గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.సురక్ష నేత్ర” కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రజల సహకారంతో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని అడిషనల్ డీసీపీ (ఎఆర్).తెలిపారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేయండి 100 తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అడిషనల్ డీసీపీ (ఎఆర్). కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం మరియు రాంగ్ రూట్ ప్రయాణాలను నివారించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ అభిలాష్ ఆరేపల్లి గ్రామ సర్పంచ్ చిట్యాల బాబు రాజు ఉప సర్పంచ్ గొండ నర్సింగరావు విలేజ్ విపిఓ మోహన్ ఇతర గ్రామ సర్పంచ్లు గ్రామస్తులు వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు..

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే ఉత్సవాలు

**జనసైన్యం సిటి**







ప్రతి ఒక్కరికి సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఉంటుందని మరియు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను ఎటువంటి ఇబ్బంది లేకుండా సాధించాలనే కోరిక ఉంటుందని. ఈ కోరికలను ఎటువంటి ఆటంకం లేకుండా డాక్టర్లు నెరవేరుస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత & వివెన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి బి.సి.రాయ్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. వారి జయంత్సోవం ఒక గొప్ప పండుగ అని మరియు దేశవ్యాప్తంగా చాలా ఘనంగా నిర్వహిస్తారని వారు చెప్పారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం వారి స్మారకార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తారని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో వైద్యుల పాత్ర చాలా కీలకమైనదని మరియు వెలకట్టలేనిదని వారు తెలుపుతూ వైద్యుల వలన సమాజంలో అభివృద్ధి చోటు చేసుకుంటుందని ప్రధానంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి వారు చేసేటువంటి కృషి అద్భుతమైన ఫలితాలు ఇవ్వడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా ఉంటుందని వారు చెప్పారు. నేడు ప్రతి ఒక్కరు కోరిక ఆనందంగా ఉండడానికి డాక్టర్ని సంప్రదిస్తారని మరియు డాక్టర్లు చెప్పినటువంటి విషయాలను చూసి



తప్పకుండా పాటిస్తారని వారు చెప్పారు. నేటి సమాజంలో అభివృద్ధికి ప్రధానంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

డాక్టలందరూ వివిధ సమయాలలో అద్భుతమైన సేవలను అందిస్తారని మరియు అందించే సేవల ద్వారా గుర్తింపు పొందుతారని మరియు ఇతరుల కోసం స్ఫూర్తిదాయకంగా ఉంటుందని వారు చెప్పారు. నేటి సమాజంలో డాక్టర్లు అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా విలువలకు కట్టుబడి ఉన్నారని వారు చెప్పారు డాక్టర్ చేసిన త్యాగం ఎవరు చేయలేరని, అందుకే వారిని ప్రాణ రక్షకులుగా ఫ్రంట్ వారియర్స్ గా గుర్తించారని కొనియాడారు. అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వివిధ మెడికల్ కళాశాలల్లో దిగ్విజయంగా మెడిసిన్ పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు మరియు భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు డాక్టర్స్ & చార్టెడ్ అకౌంటెంట్ల విశిష్టతను తెలియజేయడానికి పలు నాటికలను ప్రదర్శించారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**జనసైన్యం సిటి**

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ ఎమ్మార్వో రాజేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక సొంత స్థలం లేకపోవడం మూలంగా వారి ఉమ్మడి కుటుంబాల్లో చిన్నచిన్న గదుల్లోనే నివసిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగం పైన ఉందని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో పథకం ప్రారంభించింది ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించుకోవడానికి కొంత ఆర్థిక సాయం చేస్తూ కొంతమందికి మాత్రమే ఇళ్లను మంజూరు చేయడం జరిగింది ఇంకా చాలామందికి ఇండ్లు లేక,ఆర్థిక స్థోమత అందక ప్రభుత్వ చేయూత కోసం ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ నియోజకవర్గం పట్ల వివక్ష చూపుతోందని, కరీంనగర్ శివారు చింతకుంట లో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని, ప్రభుత్వం నెలరోజుల్లో అర్హులైన పేదలకు చింతకుంట, తీగలగుట్టపల్లిలో కట్టిన ఇండ్లను ఇవ్వకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇండ్లను ఆక్రమిస్తామని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిరుపేదలకు ఇల్లు కట్టించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలు ఎర్రజెండాలు పాతీ ప్రజల పంచుతామని సురేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టే అంజలి, నగర నాయకులు చిందం మల్లయ్యా, నునావ శ్రీనివాస్ నాయక్, మామిడిపల్లి హేమంత్ కుమార్, చెంచాల మురళి, భారతి, కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## యన్ వరాల జగన్ మానేరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు




జులై 1 న లయన్సిక్ డే 2026-27 సంవత్సరం ప్రారంభ రోజు పురస్కరించుకొని లయన్ వరాల జగన్ గారు మానేరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగినది. ఈరోజు జూలై 1న డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ డే, పోస్టల్ వర్కర్స్ డే ల సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ వరాల జగన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్స్ లయన్ డా,, ప్రదీప్ కుమార్ లైఫ్ లైన్ హాస్పిటల్స్ని, లయన్ శ్రీరామోజు రామకృష్ణ నేత్ర వైద్య నిపుణులు గార్లను మరియు చార్టెడ్ అకౌంటెంట్ లయన్ మెతుకుల సంతోష్ రెడ్డి , లయన్ ముక్క ఆదిత్య గార్లను, పోస్టల్ వర్కర్స్ అయిన అనిల్, సాయి జ్యోత్స్న, మౌనిక మరియు ఇమ్రాన్ గార్లను స్థానిక ప్రకృతి రెస్టారెంట్ పద్మనగర్ యందు ఘనంగా సత్కరించడం జరిగినది. లయన్స్ 320జి గవర్నర్ లయన్ మోర భద్రేశం సూచనల మేరకు ఈరోజు పలు అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగినది. లయన్స్ క్లబ్ సభ్యులకు ఆక్సిజన్ ఎక్కువగా ఇచ్చే సింగోనియా మొక్కలను పంపిణీ చేయడం జరిగినది. కరీంనగర్ లోని మశీకమ్మ తోటలో గల ధన్గర్ వాడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిరక్షణ కొరకు డిజిటల్ థర్మామీటర్లను మానేరు లయన్స్ క్లబ్ తరఫున పాఠశాల కు అందించడం జరిగినది. డయబెటీస్ అవేర్నెస్ , చైల్డ్ హుడ్ క్యాన్సర్ అవేర్నెస్ , రోడ్ సేఫ్టీ అవగాహన, ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్, జుఎవ డొనేషన్ అవేర్నెస్, బ్లడ్ డొనేషన్ అవేర్నెస్ వంటి ఆరు రకాల అవగాహన కార్యక్రమాల గురించి వెయ్యికి పైగా కరపత్రాలు ముద్రించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ లయన్ వరాల జగన్, సెక్రటరీ లయన్ పెద్ది శరత్ కుమార్, ట్రెజరర్ లయన్ ఆడెపు సంపత్, ముఖ్యఅతిథిగా లయన్ సింహరాజు కోదండరాములు పాస్ట్ డిస్టిక్ గవర్నర్, లయన్ గుండా రాజశేఖర్ జోన్ చైర్మన్, మైక్రో క్యాబినెట్ మెంబర్స్ లయన్ చెన్నమనేని సుధీర్ రావు, గాలి పెల్లి వెంకట్, లయన్ వేముల విష్ణుమూర్తి, లయన్ గట్టు రాజయ్య, లయన్ పడమటింటి రమేష్ బాబు, లయన్ చింత సురేష్, లయన్ కాపర్తి చంద్రశేఖర్, లయన్ ముత్యం శంకర్ గౌడ్, లయన్ జిల్లా కృష్ణ, లయన్ సంధ రాజశేఖర్, లయన్ చందా రవీందర్, వైస్ ప్రెసిడెంట్లు లయన్ బొద్దుల సత్తయ్య , లయన్ రావుల సుభాష్ చంద్ర, మొదలగు వారు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టేల వితరణ

**జనసైన్యం సిటి**



రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్ళ పెల్లి గ్రామంలో పాడిరైతు బొల్లవేని నర్సయ్య మీనవ్వ కూతురు హాన్విక వెంకటేష్ వివాహనికి కరీంనగర్ డెయిరీ పుస్తేమట్టెలు అందజేసిన ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి రెడ్డి ఈసందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షు రాలు ఆబ్బు పద్మ నర్సింహా రెడ్డి సెక్రటరీ రాజి రెడ్డి .డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు ఆధునీకరణకు ప్రత్యేక కార్యాచరణ




**జనసైన్యం సిటి**

కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శ మార్కెట్గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రైతులు, వ్యాపారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు యార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తామని ఆమె స్పష్టం చేశారు.
ఇటీవల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న జిల్లా కలెక్టర్ను కలిసి మార్కెట్ యార్డులోని సమస్యలు, అభివృద్ధి అవసరాలు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై వినతిపత్రం అందజేసి యార్డును సందర్శించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డును సందర్శించి వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న జిల్లా కలెక్టర్కు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం యార్డులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కొరత, అంతర్గత రహదారులు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, షెడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, వేలం నిర్వహణ, రైతులకు అవసరమైన ఇతర సౌకర్యాలపై జిల్లా కలెక్టర్కు వివరించారు. మార్కెట్ యార్డు సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై రూపొందించిన ప్రతిపాదనలను కూడా ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, రైతుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల విస్తరణ, అభివృద్ధి పనుల అమలు, ఆధునిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించేలా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ, కరీంనగర్ మార్కెట్ యార్డును రైతులకు మరింత ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్కు వివరించినట్లు తెలిపారు. తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి స్వయంగా మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం, యార్డు ఆధునీకరణకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ షర్మిల, కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, దొంతి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీల సంఖ్య పెంచుతూ స్థానిక కూలీలకు మొండి చేయి చూపిస్తున్నారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలశీ, పొత్తూరు గ్రామం లో హమాలి కార్మికులు గత 23 సంవత్సరాలుగా IKP, సొసైటీ కేంద్రాలలో పనిచేస్తున్నారు, మరియు ఊర్లో సిమెంట్, యూరియా బస్తాలు, ఇతర సామాన్లు మోస్తూ హమాలి కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. గత మే డే సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే మే డే ఉత్సవానికి ఆర్థిక సహాయాన్ని అడిగినందుకు స్థానిక కార్మికులను పిలవకుండా, బీహార్, యూపీ కార్మికులను అతితక్కువ కూలీకి పని చేయిస్తు, స్థానిక కార్మికులకు ఉపాది లేకుండా ఇబ్బందుల పాలు చేయిస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు అన్నారు. స్థానిక కార్మికులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో భూంపెల్లి. భూంరెడ్డి, గుంటి. శ్రీనివాస్, గుంటి. రాజయ్య, కొట్టె. రాములు, కదురు. శ్రీను, ఆశిల. మల్లేశం, తోట. ఆగయ్య, నాగరాజు, కదురు. మొండయ్య, బీరయ్య, అంజయ్య, శ్రీకాంత్, కోల. వెంకన్న తదితర కార్మికులు పాల్గొన్నారు.

# బి యల్ ఓ ల సమావేశం



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో గ్రామ పంచాయతీ కార్యలయాలలో బుధవారం బియల్ ఓ లతో సమావేశం జరిగింది. ఓటర్ లిస్టులో రెండు పేర్లు ఉంటే ఒకటి తొలగించడం, డెత్ అయితే తీసివేయడం, ఒకటే చోట ఓటును ఉంచుకోవడం, ఓటరు రెండు రెండు చోట ఓటు హక్కు కలిగి ఉంటే ఒకచోట ఓటు రెండు చోట ఓటు ఉంటే ఒకచోట అక్కడి డిక్లరేషన్ ఫామ్ ను తీసుకువచ్చి ఎక్కడైతే ఓటరుగా చేర్చుకోవలను కుంటే అక్కడ ఇన్యుమరేషన్ ఫామ్ ను తీసుకొని వచ్చి ఒక చోటనే ఓటర్లు నమోదు చేయించుకోవటం కోసం సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో అయాగ్రామల సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు ల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు,బియల్ ఓలు,పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**జనసైన్యం సిటి**

గుమ్లాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామానికి చెందిన పెరుమాండ్ల. మనోజ్ కుమార్ గారు గత సంవత్సరం లో మరణించడం జరిగింది. ఈ రోజు పెరుమాండ్ల మనోజ్ కుమార్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తన జ్ఞాపకార్థంగా తన సోదరుడు పెరుమాండ్ల అనిల్ కుమార్ గారు పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెరుమాండ్ల. మనోజ్ కుమార్ గారి సోదరుడు పెరుమాండ్ల అనిల్ కుమార్ గారు, వారి కుటుంబ సభ్యులు మరియు తన మిత్రులు , మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు అందజేశారు.... ఈ కార్యక్రమం లో బీసావేణి రాజశేఖర్, పెరుమాండ్ల మహేష్, పెరుమాండ్ల రాములు,పెరుమాండ్ల పరుశరాములు, కైరి అజయ్, పార్గోన్నారు.

# ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో మరింత బలపడుతోంది. దీనికి కరీంనగర్ నగరంలోని మంకమ్మతోట ధనగర్‌వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిదర్శనంగా నిలుస్తోంది. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది పాఠశాలలో అడ్మిషన్లు గణనీయంగా పెరగడం విశేషం. ప్రస్తుతం ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 330 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో ఈ పాఠశాల జిల్లాలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ఇక్కడ చదువుకున్న పలువురు విద్యార్థులు ప్రస్తుతం వివిధ ఉన్నత పదవుల్లో సేవలందిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తున్నారు.గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత నమోదు చేయడంతో పాటు పలువురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచింది. దీంతో ఈ ఏడాది తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమోద మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుతుందనే విశ్వాసంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పిస్తున్నారు. విద్యార్థుల విద్యా, క్రీడా, సాంస్కృతిక ప్రతిభను సమానంగా ప్రోత్సహిస్తున్నాం. రానున్న విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ఉపాధ్యాయ బృందం సమష్టిగా కృషి చేస్తోంది అని తెలిపారు.

# పారమిత విద్యాసంస్థలో ఘనంగా డాక్టర్స్ డే సెలబ్రేషన్స్



జనసైన్యం సిటి

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ మరియు మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరీంనగర్ కి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే వారి ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వికులు "వైద్యో నారాయణో హరి:" అన్నారని అనగా వైద్యులు దేవునితో సమానమని , వారి సేవలు అనన్యమైనవని,రోగి లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి బాగు కొరకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులని, వారు లేని సమాజం ఊహించలేమని వైద్యులను ప్రశంసించి, ప్రత్యేకంగా వారిని సన్మానించారు. పారమిత పాఠశాలల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావు వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావుగారితో పాటు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్స్ గోపికృష్ణ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, కీర్తన, నాజిష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానేరు విద్యాసంస్థలలో ఘనంగా 'డాక్టర్స్ డే' వేడుకలు..




**జనసైన్యం సిటి**

కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో బుధవారం డాక్టర్స్ డే (వైద్యుల దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారి విద్యార్థులు డాక్టర్ల వేషధారణలో హాజరై అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. చేతిలో స్టెతస్కోప్ పట్టుకుని, తోటి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తూ చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకల్లో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి ప్రాణాలు కాపాడే డాక్టర్ల ప్రాముఖ్యతను, వారి బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. చిన్నారుల్లో చిన్నతనం నుంచే ఇలాంటి సేవా భావాలను పెంపొందించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు కరీంనగర్ మంకమ్మతోట లోని బృంద హాస్పిటల్‌లోని డాక్టర్ వొల్లాల శ్రావణ్ కుమార్ ను ఘనంగా సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఇన్‌ఛార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి.



జనసైన్యం సిటి

స్థానిక సిరిసిల్ల శివారులోని తుర్క కాశి పల్లి గ్రామంలో చాలామంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఇరెగ్యులర్ గా ఉంటున్నారని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి దూస రఘుపతి అన్నారు. బడి బయట ఉంటున్న విద్యార్థులను స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి అశోక్ రావు గారి చొరవతో, వారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథి సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హాజరై చదువు తోనే ఉన్నతస్థాయికి చేరుకుంటారని అందరూ చదువులపై దృష్టి పెట్టాలని అన్నారు. మండల విద్యాధికారి దూసరఘుపతి గారు మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలకు వెళ్లాలని ,వారిని పాఠశాలలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదేనని, ఏ ఒక్క విద్యార్థి కూడా ఇరెగ్యులర్ కాకుండా అందుబాటులో ఉన్న బాబాజీ నగర్ ,పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలని , పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో పని లో పెట్టకూడదని తెలియజేశారు. పెద్దూరు, బాబాజీ నగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రమాదేవి,గడ్డం శంకర్ లు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను వాడుకుని వారు బాగా చదువుకోవాలని ,విద్యతోనే ఉన్నత స్థానంలో ఉండగలరని తల్లిదండ్రులకు సూచించారు. అతిథుల సూచనలతో తల్లిదండ్రుల్లో చైతన్యం కలిగి,విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని , వెంటనే అప్పటికప్పుడు 25 మంది విద్యార్థులను పెద్దూరు పాఠశాలలో చేర్పించారు. పిల్లలందరినీ క్రమం తప్పకుండా రోజూ పాఠశాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులలో చైతన్యం కలిగించడానికి గ్రామ పెద్దలు షేక్ అలీ ,షేక్ యాకుబ్, సయ్యద్ అలీ, సయ్యద్ సలీం ,షేక్ అలీ రాజా ,షేక్ లాలోలి ,షేక్ మోగుని,షేక్ అలి యాకుబ్ తమ వంతు పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడంలో ప్రత్యేక చొరవ చూపిన కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి అశోక్ రావు గారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , గ్రామ పెద్దలు, అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ, మరియు రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతయుతంగా పనిచేసే అధికారి సేవలు చిరస్మరనియం



జనసైన్యం సిటి

బాధ్యతయుతంగా పనిచేసే అధికారుల సేవలు చిరస్మరనియం నిలిచిపోతాయని జగిత్యాల జిల్లా మెట్ పల్లి సిఐ సురేష్ బాబు అన్నారు. ఈసందర్భంగా పోలిస్ శాఖ లో ఎఎస్ ఐ గా పనీచేసిన అంజనేయులు పదవివిరమణ సన్మణ కార్యక్రమం ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ మండల కేంద్రం లోని దర్మరస్వామీ కళ్యాణ మండపంలో ఎర్పాటు చేయగా సిఐ ,సిబ్బంది తో కలిసి పాల్గొన్నారు.ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ 37 సవత్సరల సుదిర్గా కాలం లో అనేక సేవలందిస్తు ప్రజల కు చెరువయ్యరన్నారు.ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరేంద్రనాథ్, మదన్, అడెల్లు కానిస్టేబుల్ సంతోష్, కిరణ్ కుమార్, చైతన్య,చక్రపాణి,మహేందర్,కీర్తి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సురేందర్ రెడ్డి




జనసైన్యం సిటి

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని సిపిఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో రూరల్ కరీంనగర్ ఎమ్మార్వో నరసింహ రావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక సొంత స్థలం లేకపోవడం మూలంగా వారి ఉమ్మడి కుటుంబాల్లో చిన్నచిన్న గదుల్లోనే నివసిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగం పైన ఉందని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో పథకం ప్రారంభించింది ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించుకోవడానికి కొంత ఆర్థిక సాయం చేస్తూ కొంతమందికి మాత్రమే ఇళ్లను మంజూరు చేయడం జరిగింది ఇంకా చాలామందికి ఇండ్లు లేక,ఆర్థిక స్థోమత అందక ప్రభుత్వ చేయూత కోసం ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ నియోజకవర్గం పట్ల వివక్ష చూపుతోందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని, ప్రభుత్వం నెలరోజుల్లో అర్హులైన పేదలకు గ్రామాల్లో కట్టిన ఇండ్లను ఇవ్వకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇండ్లను ఆక్రమిస్తామని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిరుపేదలకు ఇల్లు కట్టించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలు ఎర్రజెండాలు పాతీ ప్రజల పంచుతామని సురేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి నెల్లి రాజేశం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టే అంజలి, నాయకులు చిందం మల్లయ్యా, నునావ శ్రీనివాస్ నాయక్, మామిడిపల్లి హేమంత్ కుమార్, చెంచాల మురళి, భారతి, కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సౌకర్యవంతమైన సేవలను అందించడమే ఎంఐఎం లక్ష్యం

జనసైన్యం సిటి



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం, 59వ డివిజన్ ప్రజల సౌలభ్యం కోసం, ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం, ఎంఐఎం కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, పర్మినెంట్ కొత్త రేషన్ షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. బుధవారం నగరంలోని 59వ డివిజన్ ముకరంపురలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ షాపును గులాం అహ్మద్ హుస్సేన్, కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ తో కలిసి డివిజన్ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కుల, మతాలకు తేడా లేకుండా, 24గంటలు సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఖుబా మస్జీద్ వద్ద పెద్ద సైడ్ డ్రైనేజీ ఎత్తును పెంచి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలో పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని ముస్లిం డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున కొనసాగిస్తామని చెప్పారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ రేషన్ షాపు 462 కుటుంబాలకు, 150 క్వింటాల్ల బియ్యం డివిజన్లో షాపు ఉంటే సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఈ పర్మినెంట్ రేషన్ షాపును ప్రజలు ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించుకోవాలని కోరారు. 24 గంటలపాటు ప్రజలకోసం సేవచేసే నాయకుడి పనితనమే ఈ రేషన్ షాపు సాధించిన మాజిద్ హుస్సేన్ గొప్పతనం అన్నారు. ఇలాంటి నాయకత్వలక్షణాలు ఎంఐఎం పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో 59వ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని చెప్పారు. తాను ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ గా డివిజన్ ప్రజల సంక్షేమం కోసం 24 గంటల పాటు సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎంఐఎం పార్టీ కృషితో, నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో, డివిజన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసూద్ అలీ, సాబీర్, ఇసాఖ్, జావిద్, నవాబ్, జహురుల్లా, ఫైసల్, హమీద్, బాబా, ఇక్బాల్, ఇంతియాజ్, తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సదస్సు

జనసైన్యం సిటి







డాక్టర్స్ డే సందర్భంగా సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) ప్రాంగణంలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.ముద్దసాని పృథ్వి రెడ్డి, ఎం.డి. సైకియాట్రిస్ట్, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (District Mental Health Program), DM & HO, NMHP విభాగం, కరీంనగర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన ఆరోగ్య, పరిశుభ్రత జాగ్రత్తలు గురించి ఆయన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఒత్తిడి నిర్వహణ (Stress Managemen) పై విలువైన సూచనలు అందిస్తూ, విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సానుకూల ఆలోచనలు, సమయపాలన, తగిన విశ్రాంతి, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్లు ఒత్తిడిని తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు డా. పృథ్వి రెడ్డి సమగ్ర సమాధానాలు ఇచ్చి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.పై. ఫాతిమా రెడ్డి గారు మాట్లాడుతూ ముందుగా డాక్టర్స్ డే సందర్భంగా విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించిన డా. ముద్దసాని పృథ్వి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసి, వారికి ప్రిన్సిపల్ మరియు పాఠశాల సిబ్బంది జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియదర్శిని , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా అక్క మెంటార్‌షిప్ కార్యక్రమం కింద టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రారంభం

జనసైన్యం సిటి







తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక "అన్నా అక్క మెంటార్‌షిప్ కార్యక్రమం" కింద నిర్వహిస్తున్న "టీచింగ్ ఇంటర్న్‌షిప్ ఆన్ AI & డిజిటల్ లెర్నింగ్"లి కార్యక్రమాన్ని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ (అటానమస్), కరీంనగర్ నేడు ప్రారంభించింది. కృత్రిమ మేధస్సు (AI), డిజిటల్ అక్షరాస్యత మరియు అనుభవాత్మక అభ్యాసాన్ని పాఠశాల విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, కళాశాలలో మొత్తం లి718 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉన్నారని, ఈ కార్యక్రమం అమలుకు కళాశాలకు లి35 ప్రభుత్వ పాఠశాలలులి కేటాయించబడినట్లు తెలిపారు. మొదటి దశలో లి182 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులను 12 ప్రభుత్వ పాఠశాలలకు మ్యాపింగ్ చేసిలి, నేటి నుంచి వారి ఇంటర్న్‌షిప్ ప్రారంభించినట్లు తెలిపారు.మొదటి విడతలో విద్యార్థులను లిపీఎం శ్రీ జడ్పీహెచ్‌ఎస్, దుర్శేడ్; ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కుమ్మరివాడ; కేజీబీవీ కరీంనగర్; కేజీబీవీ సుల్తానాబాద్; ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, డాక్టర్స్ స్ట్రీట్; యూఆర్‌ఎస్ కరీంనగర్; ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సవరణ్ స్ట్రీట్; ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ముకరంపుర; ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, గంజ్; ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, షాహ్‌సాహెబ్; ప్రభుత్వ యూపీఎస్ షాహ్‌సాహెబ్ (ఉర్దూ మీడియం), కాశ్మీర్‌గడ్డ; మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, షాహ్‌సాహెబ్‌లి పాఠశాలలకు కేటాయించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి వారానికి మూడు రోజులు తమకు కేటాయించిన పాఠశాలకు వెళ్లి, 15 రోజుల పాటు రోజుకు రెండు గంటల చొప్పున తెలంగాణ కోడ్‌మిత్ర డిజిటల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా AI మరియు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. మిగిలిన ఫైనల్ ఇయర్ విద్యార్థులను కూడా తదుపరి దశలో మిగతా కేటాయించిన పాఠశాలలకు మ్యాపింగ్ చేసి, మొత్తం 35 పాఠశాలల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు.
ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ విద్యపై అవగాహన పెరగడంతో పాటు, డిగ్రీ విద్యార్థులకు బోధనా అనుభవం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతలపై ఆచరణాత్మక అనుభవం లభిస్తుందని ప్రొఫెసర్ డి. వరలక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల మ్యాపింగ్‌ను సమర్థవంతంగా పూర్తి చేసి, పాఠశాలల కేటాయింపును విజయవంతంగా సమన్వయం చేసిన లినోడల్ అధికారులు డా. ఆర్. మొగిలి, డా. ఎం. కల్పనా మరియు శ్రీమతి జె. స్వప్నలిలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే నిబద్ధతతో అన్ని కేటాయించిన పాఠశాలల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని వారికి సూచించారు.
తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ విజన్‌కు అనుగుణంగా, కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ విద్యలో నైపుణ్యం కలిగిన భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకు కళాశాల తన పూర్తి సహకారాన్ని అందిస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# సొంతింటి కలల సాకారం సర్కార్ లక్ష్యం



**జనసైన్యం సిటి**

నిరుపేద సొంతింటి కలలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలో అల్గునూరులో తాళ్లపల్లి లాస్య-రమేశ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలపడంతోపాటు కొత్తింట్లో వారు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పక్కా ఇల్లు కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. నిజమైన అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల మంజూరు చేపడుతున్నామని, పేదలు గౌరవప్రదమైన జీవితం గడపాలంటే సొంత ఇల్లు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, గోపు మల్లారెడ్డి, కంది పెద్ద అశోక్ రెడ్డి, కంది చిన్న అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026పై బీఎల్ఓలకు శిక్షణ



కొడిమ్యాల, జూలై 01. జన సైన్యం న్యూస్.

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ఎస్ఐఆర్--2026 (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --2026) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై కొడిమ్యాల మండలంలోని బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్‌వైజర్లకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ శంకర్ బీఎల్ఓలకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసే విధానం, ఓటర్లతో ఫారాలు పూరింపజేసి తిరిగి స్వీకరించడం, అనంతరం వాటిని బీఎల్ఓ యాప్‌లో నమోదు చేసే విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి. నరేష్, మండలంలోని అన్ని బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక ఉపనయనాలు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ గాయత్రీ భవన్... బ్రాహ్మణ సంఘం భవనంలో... బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉపనయనాలను ఉచితంగా నిర్వహించారు. అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో... జులై 1, 2వ తేదీల్లో.... రెండు రోజుల పాటు నిర్వహించిన సామూహిక ఉపనయనాల్లో 18 మంది వటువులు పాల్గొన్నారు. వటువులకు బ్రహ్మశ్రీ మల్లవర్జుల రత్నాకర శర్మ ఆధ్వర్యంలో... యజ్ఞోపవీత ధారణ... బ్రహ్మోపదేశం చేసి శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వటువులను కుటుంబంలోని పెద్దలు... బ్రాహ్మణ పెద్దలు ఆశీర్వదించారు. ఉపనయనానికి వచ్చే వటువులకు ముందు రోజు వసతిని కల్పించడంతో పాటు... కార్యక్రమానికి అవసరమైన దీక్షా వస్త్రాలతో పాటు... ఇతరాత్ర అన్ని అఖిల బ్రాహ్మణ సేవాసంఘం సమకూర్చింది. ఈ సందర్భంగా సంధ్యావందనం ఎలా ఆచరించాలో తెలిపే రుగ్వేద... యజుర్వేద విధాన సంధ్యావందనం పుస్తకాలను కూడా ఉచితంగా అందజేశారు. కార్యక్రమం అనంతరం వటువులతో పాటు... వారి తల్లిదండ్రులకు... బంధువులకు సుమారు 6 వందల మందికి ఉచిత భోజన ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో... సంఘం అధ్యక్షులు జివి. రంగారావు... ప్రధాన కార్యదర్శి పురం ప్రేమ్ చందర్ రావు... శ్రీ గణేశ శారద శంకర అధ్యక్షులు ఉపేందర్ శర్మ... మూగు హరిశంకర శర్మ... రామక విఠల్ శర్మ... భూ శంకర్ శర్మ... సంఘం ప్రతినిధులు మూగు నాగేశ్వర శర్మ... మంగళంపల్లి వెంకన్న... గంగవరం వెంకన్న... గంగవరం నాగేశ్వర శర్మ... యోరబాటి శశికాంత్... చిత్ర రాజేశ్వర్ రావు... సుధాకర్ శర్మ... అశోక్ శర్మ... మదన్ మోహన్ శర్మ... కిషన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రహాంతరవాసులు ఉన్నారా ?

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

(02 జూలై "ప్రపంచ గుర్తించబడని ఎగిరే వస్తువుల (యూఎఫ్ఓ) దినం" సందర్భంగా)



అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టివీ సీరియల్స్‌ను చూస్తున్న మనం ఎన్నడూ గుర్తించని వస్తువులను అంతరిక్షంలోంచి రావడం లేదా ఎగిరిపోవడం చూస్తున్నాం, ఉత్సుకతతో తిలకించి ఆశ్చర్య పోతున్నాం. అంతరిక్షంలో మానవ సంబంధం లేని గ్రహాంతరవాసులకు చెందిన ఫ్లయింగ్ సాసర్స్ లేదా డిస్కులను చూశామని చెప్పే వ్యక్తులను గూర్చి వింటున్నాం. ఇలాంటి మానవుడు ఇప్పటి వరకు 'గుర్తించని ఎగిరే వస్తువు'లను "అన్ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్ లేదా యూఎఫ్ఓ" అని పిలుస్తూ, పలు పరిశోధనలు చేస్తున్నాం. 02 జూలై 1947 రోజున న్యూమెక్సికో సమీపాన "రూజ్వెల్ యూఎఫ్ఓ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్" కావడం జరిగిందని, ఇది గ్రహాంతరవాసులకు చెంది ఉండవచ్చని ప్రచారం చేస్తూ ప్రతి ఏట 02 జూలై రోజున "యూఎఫ్ఓ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

**ప్రపంచ యూఎఫ్ఓ దినం కార్యక్రమాలు:**

2020 ఏప్రిల్‌లో అమెరికన్ రక్షణ శాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని, భూమి ప్రమేయం లేని, అంతరిక్షంలో ఎగిరే వస్తువులను గురించి కొన్ని ఆసక్తికర విషయాలను బయట పెట్టడం జరిగింది. ప్రపంచ యూఎఫ్ఓ దినం వేదికగా గ్రహాంతరవాసులు లేదా వస్తువుల పట్ల అవగాహన కల్పించడం, వీటికి సంబంధించిన సినిమాలు లేదా టివీ సీరియల్స్ చూడడం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు/డాక్యుమెంటరీలను చూపడం, వాటి గురించి చర్చించడం, పరిశోధనలు కొనసాగించడం లాంటివి ఏర్పాటు చేయవచ్చు.

ఇప్పటికీ యూఎఫ్ఓల పట్ల కచ్చితమైన రుజువులు లేనప్పటికీ, అవి ఉన్నాయనే భావనలు మాత్రం ప్రచారంలో ఉన్నాయి. ఏలియన్, ఈటీ, మెన్ ఇన్ బ్లాక్, ది థింగ్ లాంటి సినిమాలను చూస్తే యూఎఫ్ఓల పట్ల కొంత అవగాహన కలుగవచ్చు.

# అశోక్ నగర్‌లో వీధి కుక్కల స్వైర విహారం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్, అశోక్ నగర్‌లో వీధి కుక్కల బెడద తీవ్రస్థాయికి చేరుకుంది. కుక్కల స్వైర విహారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భయాందోళనలకు గురవుతున్నారు. ప్రధానంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, రోడ్డుపై నడిచే మహిళలు స్థానికులు కుక్కల దాడి భయంతో బయటకు రావడానికి జంకుతున్నారు.,కుక్కలు గుంపులుగా వచ్చి ద్విచక్ర వాహనాలను వెంబడిస్తుండటంతో, చాలామంది కింద పడి గాయాలపాలవుతున్నారు. స్థానికంగా మాంసం విక్రయాలు జరగడం ఆ వ్యర్థాలను అక్కడే పడవేయడం వల్ల కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. వ్యర్థాలు తిని కొన్ని కుక్కలు దుర్వాసన కలిగి చర్మ ఊడి పోయి వాడల్లో తిరుగుతున్నాయి. డివిజన్లో సమస్య తీవ్రతరం కావడంతో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కల ఉమారాణి వెంకట రమణ స్పందించారు. ఈ మేరకు బుధవారం రోజుననఆమె కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. డివిజన్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని కార్పొరేటర్ గోట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ ,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**జనసైన్యం సిటి**

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని సిపిఐ రామడుగు మండలం సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో అరుణ్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఉన్నంతల రవీందర్ రెడ్డి మచ్చ రమేష్ మాట్లాడుతూ మండలంలోని ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక సొంత స్థలం లేకపోవడం మూలంగా వారి ఉమ్మడి కుటుంబాల్లో చిన్నచిన్న గదుల్లోనే నివసిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగం పైన ఉందని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో పథకం ప్రారంభించింది ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించుకోవడానికి కొంత ఆర్థిక సాయం చేస్తూ కొంతమందికి మాత్రమే ఇళ్లను మంజూరు చేయడం జరిగింది ఇంకా చాలామందికి ఇండ్లు లేక,ఆర్థిక స్థోమత అందక ప్రభుత్వ చేయూత కోసం ఎదురుచూస్తున్నారని, గోపాలరావుపేటలో లో కట్టిన డబుల్



బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని, ప్రభుత్వం నెలరోజుల్లో అర్హులైన పేదలకు కట్టిన ఇండ్లను ఇవ్వకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇండ్లను ఆక్రమిస్తామని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి నిరుపేదలకు ఇల్లు కట్టించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలా లో ఎర్రజెండాలు పాతీ ప్రజల పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గంటే రాజేశం వేముల మల్లేశం ఎలిగేటి సురేందర్ వేముల శంకరయ్య వేముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్టుల వారీగా కళాశాలలను నడపాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి




**జనసైన్యం సిటి**

ఎస్ఎఫ్ఐ గంగాధర మండల కమిటీ ఆధ్వర్యంలో గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సర్వేలో కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం, తాగునీటి సౌకర్యం లేకపోవడం, అబ్బాయిలకు మరుగుదొడ్లు లేకపోవడం, సరిపడా బెంచులు, ల్యాబ్లు లేకపోవడం వంటి అనేక సమస్యల టు విద్యార్థులు చదువుకుంటున్నారని. ఇలాంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను షిఫ్టుల వారీగా నిర్వహించాలని తీసుకుంటున్న నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒకవైపు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే చర్యలు చేపట్టకుండా షిఫ్టుల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాల్సిన అధికారులు, వాటిని బలహీనపరిచే విధానాలు అవలంబించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులే తీవ్రంగా నష్టపోతారని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే షిఫ్టుల వారీ కళాశాలల నిర్వహణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అదనపు తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, బెంచులు, అవసరమైన తరగతి గదిలను తదితర అన్ని మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల రానున్న రోజుల్లో విద్యార్థులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు .కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ కమిటీ సభ్యులు సనిత్ కుమార్ మరియు నాయకులు ఇమ్రాన్, కుమార్, మణిదీప్, సంతోష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.




జూలై 1, బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో ఘనంగా వేడుకలు.

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో రాప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆసుపత్రి వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైద్యుల సేవలను కొనియాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు వైద్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. నాగ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్న వయస్సులోనే వైద్య వృత్తి గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, వ్యాధుల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శింపజేసి, ఆధునిక వైద్య సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కార్డియోథొరాసిక్ సర్జన్ డా. సంతోష్ దంగేటి, కార్డియాలజిస్ట్ డా. కృష్ణ చైతన్య, జనరల్ ఫిజీషియన్లు డా. చంద్రశేఖర్, డా. తిరునాథర్, యూరాలజిస్ట్ డా. హృదయ్ కుమార్, న్యూరో ఫిజీషియన్ డా. అన్నం హరికృష్ణ, న్యూరో సర్జన్ డా. సుబ్రత్ కుమార్ సోరెన్, జనరల్ సర్జన్ డా. గౌతమ్ రాయ్, ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఇఫ్తేకార్ అలీ, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డా. సునీల్, అనస్థీషియాలజిస్ట్ డా. షీతల్ రెడ్డి, నేత్ర వైద్య నిపుణులు డా. వంశీ చక్ర శ్రీరామ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. రాజేష్ తదితర వైద్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రాప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ రహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అపోలో రీచ్ హాస్పిటల్స్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అపోలో రీచ్ హాస్పిటల్స్ కరీంనగర్ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

## గొడవలను ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు చేయాలి.!



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం లో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు కులాల మధ్య ఇటీవల జరిగిన చిన్న గొడవ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వరకు వెళ్ళిందని అన్నారు. ఈ క్రమంలో వాస్తవంగా జరిగిన గొడవ లో సంబంధం ఉన్నవారిపై, గొడవ లో పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం పూర్తి స్థాయిలో విచారణ జరిపి భాద్యులపై కేసులు నమోదు చేయుటకు సమర్థమైన కరీంనగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఉన్నదని తెలిపారు. కాగా గొడవ కు సంబందించిన పూర్తి విషయాలు తెలవని బయటి వ్యక్తులైన తెలంగాణా శ్యామ్ అలియాస్ పగిడిపల్లి శ్యామ్, కేవిపిఎస్ సంఘం నాయకులు గా చలామణి అవుతూ దందాలు చేసే తిప్పారపు సురేష్,మార్వాడి సుదర్శన్, సోషల్ మీడియా వేదిక గా నిరంతరం హిందువులపై విషం చిమ్మే రెంజర్ల రాజేష్ అనే కొత్తపల్లి గొడవ ను రాష్ట్రం లోని రెండు కులాల మధ్య చిచ్చురేపాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాగే పార్టీలకు సంబంధం లేకున్నా కూడా గ్రామంలోకి వచ్చి పత్రికా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో ఉన్నటువంటి సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టే కుట్రలు పన్నుతున్నారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు సంబంధం లేకున్నా కూడా అసభ్య పదజాలంతో దూషించిన తెలంగాణ శ్యామ్, రేంజర్ల రాజేష్ లపై అలాగే పార్టీలకు,హిందూ సంస్థ లకు సంబంధం లేకున్నా కూడా ఆదారం లేకుండా ఆరోపణలు చేస్తున్న కేవీపిఎస్ సంఘం పేరుతో మీడియా సమావేశాలు నిర్వహించిన తిప్పారపు సురేష్, మార్వాడి సుదర్శన్ లపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.సబ్బండ వర్ణాలతో కలిసి మెలిసి ఉండే వారి మధ్య చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు సహనంతో పరిష్కారం చేసుకోవాలని లేదంటే చట్టం ముందుకు వెళ్లాలని సూచించారు. గొడవకు, గ్రామానికి సంబంధం లేని బయటి వ్యక్తులు వచ్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు సంవయవనం పాటించాలని కోరారు. రెండు కులాల మధ్య జరిగిన గొడవను రాజకీయ పార్టీలకు అంటించి చలి మంటలు కాచుకునే వ్యక్తులను గ్రామాల్లోకి రానివ్వకుండా గ్రామస్తులు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం అరుణ్ బీజేవైఎం మండల అధ్యక్షులు పిట్ట మహేష్ జాడీ రాజు కొంకటి గణేష్ మద్దూర్ మహేందర్ బోయిన్ అభిషేక్ వర్మ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి కష్టాలు



జనసైన్యం సిటి

కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి నీళ్లు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం నీటి కష్టాలను చూస్తున్నాం అని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు (Harish Rao) అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన కరీంనగర్ బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని హరీశ్‌రావు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్ర పోషించిందని.. కేసీఆర్ ఎంపీ పదవికి రెండుసార్లు రాజీనామా చేసి గెలుపొందిన గడ్డ ఇది అని వెల్లడించారు.రాజకీయాల ఇలాంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ (వీవఽఅర్తుఽఝ) నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా, రేవంత్ ప్రభుత్వం బురద కోసం నీటిని నిలిపివేసిందన్నారు. రైతులకు ఏమీ చేయని రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పై నోరు పారేసుకోవడం సరికాదు అని ఆయన హెచ్చరించారు. బీఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలని రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియపై హరీశ్ రావు (ఽarish Rao) కీలక సూచనలు చేశారు. పశ్చిమ బెంగాల్ ఉదంతాలను ఉదహరిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**కేసులకు భయపడను : గంగుల కమలాకర్**

కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ (Gangula Kamalakar) విమర్శించారు. పట్టపగలు తన క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు కానీ.. ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన తమపై క్రిమినల్ కేసులు నమోదు చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని గంగుల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, తుల ఉమ, పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# డాక్టర్స్ డే వేడుకలు

**జనసైన్యం సిటి**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో బుధవారం జాతీయ డాక్టర్ ల దినోత్సవం ఘణంగా జరిగింది. ఈసందర్భంగా గ్రామం లోని ఆర్ యం పి,పియం పి ప్రాక్టీసు చేసెవారిని, ఎఎన్ ఎం లను గ్రామలలో శాలువలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల సర్పంచ్ లు గ్రామస్తులు తదితరులు